క్లుప్తంగా

'నాటుసారా అమ్మితే కఠిన చర్యలు'

భీంపూర్: నాటుసారా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ రేండ్ల విజేందర్ హెచ్చరించారు. గురువారం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన అర్జుదాము, విఠల్ వద్ద రూ.4,500 విలువగల 56 సీసాల దేశీదారు మద్యాన్ని గ్రామంలో అమ్ముతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది తానాజీ, నానక్ సింగ్, ధనరాజ్, లత పాల్గొన్నారు.

వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్‌ను కలిసిన 'సోయం'

కైలాస్‌నగర్: తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో గిరిజనులు, గిరిజనేతరులందరికి మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని కోరారు.

గడువులోపు పనులు పూర్తి చేయాలి

ఇంద్రవెల్లి: ప్రభుత్వం విడతల వారీగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గడువులోపు పూర్తి చేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని ముత్నూర్ గ్రామానికి సందర్శించి నిర్మాణంలో ఉన్న అమరవీరుల ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, కారోబారి ప్రహ్లాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయ దినోత్సవం

బోథ్: మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కుమ్మరి విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అనంతరం న్యాయవాది విజయ్ కుమార్‌ను కళాశాల యాజమాన్య, అధ్యాపక బృందం, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కుమ్మరి పోశెట్టి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఇచ్చోడ: బోథ్ అసెంబ్లీ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ జాదవ్ రాముకు ఆపార్టీ నాయకులు గురువారం ఇచ్చోడలో శాలువాతో సన్మానించారు. నాపై నమ్మకం ఉంచి సోషల్ మీడియ కన్వీనర్ బాధ్యతలు అప్పచెప్పిన అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన అన్నారు. మండల కన్వీనర్ ఆకుల రాజేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఇచ్చోడ: ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు సునీల్‌చౌహాన్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కోకస్‌మన్నూర్, నర్సాపూర్, ఇచ్చోడ, మేడిగూడ పాఠశాలలో 2025-26 సంవత్సరం తపస్ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జైగోపాల్, గడ్డె వార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ చోరీ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్‌లో గల ఆస్పత్రి ఎదుట పార్కింగ్ చేసిన బైక్ చోరీ చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని బద్కమొహల్లాకు చెందిన మహ్మద్ అర్షద్ తన భార్య అనారోగ్యంగా ఉండడంతో స్టేషన్‌రోడ్‌లో గల ప్రైవేట్ ఆస్పత్రికి గురువారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తీసుకెళ్లాడు. తర్వాత బయటకు వచ్చి చూసే సరికి బైక్ కనిపించకుండా పోయింది. దీంతో వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

కప్పతల్లి ఆట

నేరడిగొండ: వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని గ్రామస్తులు మండల కేంద్రంలో గురువారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. రోకలి బండకు కొత్త గుడ్డలో కప్పను కట్టి, దానిని రోకలిబండ మధ్యలో వేలాడదీసి, పసుపు, కుంకుమలతో అలంకరించి ఊరేగించారు. ప్రతీ ఇంటి నుంచి బిందెలలో నీళ్లు తీసుకొచ్చి మహాలక్ష్మి, ఆంజనేయ ఆలయాల్లో ప్రత్యేకంగా అభిషేకం చేసి పూజలు జరిపారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్న లస్మన్న, జోద్‌రాజ్, శేఖర్, శ్రీను, కర్తార్, బారు, గులాబ్ సింగ్, జబ్బార్, రాజేందర్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎటు చూసినా చెత్తే

- వాగుల ఒడ్డుకు, ఖాళీ ప్రదేశాల్లో దర్శనం
- గ్రామాల్లో సేకరించని చెత్త
- పట్టించుకోని అధికారులు



ఈ ఫొటోలో కనిపిస్తున్నది ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ గ్రామం. గ్రామానికి అనుకొని ప్రవహిస్తున్న వాగు ఒడ్డున చెత్త పడేస్తున్నారు. దీంతో అటు వైపు నుంచి వెళ్తున్న ప్రజలకు, ప్రయాణికులకు దుర్గంధపు వెదజల్లుతోంది. ప్రధాన రహదారికి అనుకొని చెత్త దర్శనమిస్తుంటే గ్రామం లోపు పారిశుద్ధ్యం ఎలా ఉంటుందోనని అటు వైపు వెళ్తున్న ప్రయాణికులు చర్చించుకుంటున్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, పంచాయతీల్లో సంపదను సృష్టించేందుకు గత ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రతీ గ్రామ పంచాయతీలో ఒకటి చొప్పున డంపింగ్ యార్డు నిర్మించారు. ఒక్కొక్క డంపింగ్ యార్డు నిర్మాణానికి సుమారు రూ. 2.30 లక్షల నుంచి రూ. 2.40 లక్షల వరకు వ్యయం చేశారు. గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్‌లు ఇంటింటికీ సేకరించిన చెత్తచెదారం ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలి. అయితే కొన్ని గ్రామ పంచాయతీలలో చెత్త ఎక్కడ పడితే అక్కడే పడేస్తున్నారు.

వాగు ఒడ్డున, ఖాళీ ప్రదేశాల్లో..

మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా కొన్ని గ్రామ పంచాయతీలలో గ్రామానికి అనుకొని ఉన్న వాగుల ఒడ్డున, ఖాళీ ప్రదేశాల్లో చెత్తచెదారం పడేస్తున్నారు. వర్షాకాలం కావడంతో వాగు ఒడ్డున పడేసిన చెత్త వాగులు పొంగినప్పుడు వరద నీటిలో కలిసి నీరు కలుషితమౌతుంది. దీంతో మూగ జీవాలకు ప్రమాదకరంగా మారుతుంది.

దోమలు వృద్ధి చెందే ప్రమాదం..

వర్షాకాలం వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతుంటారు. అందులో భాగంగానే వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడడంతో పాటు చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తుంటారు. అయితే మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీలలో చెత్త ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం కనిపిస్తోంది.

డంప్‌యార్డుకు తరలించేలా చర్యలు

గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్‌లు ప్రతీ రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తారు. ప్రజలు సైతం ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా చెత్త సేకరణకు వచ్చిన వాహనంలోనే వేయాలి. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేలా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలూ జారీ చేశాం.

– స్వప్న శీల, ఎంపీడీవో, ఆదిలాబాద్ రూరల్

విధులు పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణరావు

ఇచ్చోడ: బీఎల్‌వోలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ సత్యనారాయణ రావు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. తమ బాధ్యతలను సమర్థవంతంగా చేపట్టాలని కోరారు. బీఎల్‌వో యాప్, రిజిస్టార్ వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. నూతన ఓటర్ లిస్టుద్వార ఓటర్ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రెనింగ్ అధికారి బోరిగామ జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సూరజ్, ఆర్ఐ హుస్సేన్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న కుంటల రాములు

ఆదిలాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తాటిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలన్నారు. జిల్లాలోని ప్రతి బడిలో 6 నుంచి తొమ్మిది నెలలకు సంబంధించిన కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కార్మికులకు ఇచ్చే జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉష, నసీమా, సునీత, షాపు, తదితరులు పాల్గొన్నారు.

'యూరియా అక్రమ రవాణా అరికట్టాలి'



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న మౌనిష్ రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామిలను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, కొంత మంది డీలర్లు యూరియాను అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఇక్కడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట సురేందర్ రెడ్డి, ప్రసాద్ చారి, ఆశన్న యాదవ్, తదితరులు ఉన్నారు.

అక్రమాలను వెలికి తీసేందుకే ప్రజావేదికలు



వివరాలను పరిశీలిస్తున్న అధికారులు

తలమడుగు: జాతీయ ఉపాధిహామీ పథకంలో అక్రమాలను వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ ప్రజావేదికలు నిర్వహించడం జరుగుతుందని ట్రెయినీ కలెక్టర్ సలోని, డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం సామాజీ తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో 330 పనులకు రూ. 3 కోట్ల 29 లక్షల పనులు జరిగినట్లు వెల్లడించారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కుటుంబరావు, ఎంపీడీవో శంకర్, చంద్రశేఖర్, ఏపీవో మేఘమాల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సేవాగ్రాం ఆశ్రమంలో ఎమ్మెల్యే శ్రమదానం



శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: మహారాష్ట్రలోని వర్ధలోని సేవాగ్రాం మహాత్మాగాంధీ ఆశ్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నాలుగు రోజుల క్యాంపులో భాగంగా ఉదయం గోశాలలో శ్రమదానం నిర్వహించారు. పరిసరాల చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో పర్యాటకులకు ఎమ్మెల్యే స్వయంగా భోజనాన్ని వడ్డించారు. స్వాతంత్ర సంగ్రామానికి సేవాగ్రాం ఆశ్రమం ఊపిరి పోసిందన్నారు. ప్రతిఒక్కరూ అహింసా మార్గాన్ని అనుసరించాలన్నారు. ఆయన వెంట తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంక్షరెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగా శిక్షణ



యోగా చేస్తున్న విద్యార్థులు

బోథ్: మానసిక, శారీరక ఆరోగ్య అభివృద్ధికి యోగా ఎంతో అవసరమని యోగా శిక్షకురాలు మునిగెల యోగిత అన్నారు. బోథ్ మండలంలోని కనుగుట్ట జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం కింద శనివారం ప్రత్యేక యోగా శిక్షణ నిర్వహించారు. విద్యార్థులకు సూర్య నమస్కారాలు, వృక్షాసనం, తాడాసనం, హాలాసనం లాంటి యోగాసనాలను వేయించి, అవగాహన కల్పించారు. యోగాసనాల ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి నిఖిల్ రాజ్

భీంపూర్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యశాఖ అధికారి నిఖిల్ రాజ్ అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందన, ఆరోగ్య విస్తీర్ణాధికారి జ్ఞానేశ్వర్, సంధ్యారాణి, మాయావతి, సాహితి, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, లచ్చుబాయి, విజయలక్ష్మి, సుజాత, భాగ్యవతి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రణ

తలమడుగు: సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రించవచ్చని ఎస్సై రాధిక అన్నారు. గురువారం మండలంలోని సుంకిడి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క కెమెరా వందమందితో సమానమన్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడలిల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, రవీందర్, నడిపెన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బోథ్: మండల కేంద్రానికి చెందిన షేక్‌సాబ్ అనే వ్యక్తి కూతురు కాలేయ సంబంధిత వ్యాధితో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన చట్ల ఉమేష్ ఆ కుటుంబానికి గురువారం రూ. 5000లను అందించారు.

19 నుంచి పోస్టల్ సేవలు నిలిపివేత

ఆదిలాబాద్: పోస్టల్ సేవల్లో నూతన సాఫ్ట్‌వేర్ 2.0 ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ నెల 19నుంచి 21వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోస్టల్ కార్యాలయాల్లో అన్ని సేవలు నిలిపివేయనున్నట్లు ఉమ్మడి జిల్లా తపాల శాఖ పర్యవేక్షకులు గుంప స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ శాఖ నిర్వహణలో ఎన్నో సాంకేతిక మార్పులు రానున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని కోరారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో సత్యానంద్

ఇచ్చోడ: అంగన్‌వాడీల ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీవో సత్యానంద్ అన్నారు. గురువారం మండలంలోని గేర్జం అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. ఈ దిశగా అంగన్‌వాడీలు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

జైనథ్: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు అడా గ్రామస్తులు దాదాపు 150 మంది తిరుమలలో తలనీలాలు సమర్పించి వచ్చిన సందర్భంగా గురువారం గ్రామంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు హాజరయ్యారు. గ్రామస్తులు తమపై చూపించిన అభిమానానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో సీఐ సాయినాథ్, ఎస్సై గౌతమ్ పవర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కులు అందజేస్తున్న గజేందర్

నేరడిగొండ: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన సాబ్లే దేవుబాయికు 22,500, బజార్‌హత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన తీగల కవితకు రూ.19వేల చెక్కులు మంజూరు కాగా.. అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆడే వసంత రావు, హీరాసింగ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తొడసం శంకర్, పోరెడ్డి నారాయణ, దేవన్న, రమేశ్‌యాదవ్, మౌలానా, సద్దాం పాల్గొన్నారు.

అక్రమ పట్టా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: భోరజ్ మండలంలోని హత్తిఘాట్ శివారు ప్రాంతంలోని సర్వే నంబర్ 41 విస్తీర్ణం 25.26 ఎకరాలు మరో సర్వే నంబర్ 42/2 విస్తీర్ణం 21 ఎకరాలు గేడం అంబుబాయి పేరిట ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించి కోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఇతరుల పేరిట పట్టా చేశారని ఆదివాసీ జన జాతి ఉత్తన్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్వ నగేశ్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జైనథ్ మండలం కరంజి గ్రామానికి చెందిన గేడం తుకారాం తల్లి గేడం అంబుబాయి పేరిట భోరజ్ మండలం హత్తిఘాట్ శివారు ప్రాంతంలో వ్యవసాయ భూమి ఉంది. అంబుబాయి మృతి చెందగా ఆ భూమిని ఆమె ఎవరికి విక్రయించ లేదు. ఎలాంటి పత్రము రాసి ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండడంతో పాటు స్టే, స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఇతరుల పేరుపై మార్పిడి చేశారని మండిపడ్డారు. అధికారులపై చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



ఓటుహక్కు వినియోగించుకుంటున్న విద్యార్థులు

నేరడిగొండ: మండలంలోని వడూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కిషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటింగ్ ప్రక్రియపై విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఓటు హక్కును వినియోగించే పద్ధతి, ఓటర్ల రిజిస్ట్రేషన్, ఓటరు గోప్యత వంటి అంశాలపై వివరించారు. పాఠ్యాంశాల్లోని విషయాలను ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించారు. విద్యార్థులు ఎన్నికల అధికారులుగా సైతం వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భూమారెడ్డి, ఉపాధ్యాయులు నాగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నార్నూర్: ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సీహెచ్‌సీ వైద్యాధికారి జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవన్‌లో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రాథోడ్ తులసి దాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్, ఐసీటీసీ కౌన్సిలర్ నాగరాజు, ల్యాబ్ టెక్నిషియన్ రంజిత్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సీహెచ్‌సీ వైద్యాధికారి జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవన్‌లో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రాథోడ్ తులసిదాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్, ఐసీటీసీ కౌన్సిలర్ నాగరాజు, ల్యాబ్ టెక్నిషియన్ రంజిత్, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణను వెంటనే అరెస్ట్ చేయాలి



మాట్లాడుతున్న రితేశ్ రాథోడ్

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి జిల్లాలోని యువతకు మైక్రో ఫైనాన్స్‌లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోట్ల రూపాయలు దండుకొని ఫరారైన డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ కృష్ణను వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేశ రాథోడ్ డిమాండ్ చేశారు. ఉట్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు ఉట్నూర్, జైనూర్‌లో డిజిటల్ మైక్రోఫైనాన్స్ కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని మేనేజర్లు, డైరెక్టర్లు, క్లర్కు ఉద్యోగాలు ఇస్తామంటూ నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశాడని ఆరోపించారు. దాదాపు రూ. 10 కోట్ల వరకు వసూలు చేశాడన్నారు. సమావేశంలో నాయకులు గంనగ్న, కొండేరి రమేశ్ లింగాగౌడ్, రాజేశ్వర్, శ్రీనివాస్, ఉపేందర్ పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

ఆదిలాబాద్‌టౌన్: పెన్షనర్లు, జర్నలిస్టులు, ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్‌లో మందుల కొరత ఉందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శశికాంత్, జగన్‌లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పెన్షనర్లు బీపీ, షుగర్, యాసిడిటీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, రిమ్స్ డైరెక్టర్ స్పందించి మందుల కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గంగాధర్, రాజవర్ధన్. తదితరులు పాల్గొన్నారు.